# GANDHIJI DEATH ANNIVERSARY

# Department of Physics

# 2020-2021

# Date: 30-01-2021

Dept. of Physics
Sri Y.N.College (A)
Narsapur

# వై ఎన్ కళాశాలలో బాపూజీకి ఘన నివాళి




నరసాపురం(నేటి సత్తా విలేకరి) : పట్టణంలోని స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో మహాత్మా గాంధీ 73 వ వర్ధంతి పురస్కరించుకొని శాంతి వర్ధిల్లాలి అంటూ నినదించిన సమావేశ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ ఇంచార్జ్ డాక్టర్ ఏపీ వి అప్పారావు మరియు డాక్టర్ సి ఎస్ రావు పిజి సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చింతా రావు విచ్చేసి పూజ్య బాపూజీకి చిత్రపటమునకు పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ అప్పారావు మాట్లాడుతూ యువత గాంధీజీ సిద్ధాంతాలను చదివి వాటినే అనుసరించాలని శాంతియుత జీవితాన్ని పొందాలని ఆకాంక్షించారు. డాక్టర్ ఎన్. చింతా రావు మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి శాంతి అహింసా మార్గాన్ని గాంధీజీ అందించారని పేర్కొన్నారు వైస్ ప్రిన్సిపాల్ రామ్మోహన్ మాట్లాడుతూ గాంధీజీ భారత దేశానికే కాదు ఆయన ప్రపంచ సంపద అని పేర్కొన్నారు. సత్యం అహింస గ్రామ స్వరాజ్యం నాటికీ నేటికీ ఎన్నటికీ గాంధీజీ సిద్ధాంతాలు జన స్రవంతి కి చాలా అవసరం అని పేర్కొన్నారు డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ నా జీవితమే నా సందేశం అని చాటిచెప్పిన గొప్ప ధైర్యశాలి అని బాపూజీ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చనమిల్లి శ్రీనివాస్, గంధం రామకృష్ణ, డాక్టర్ వరలక్ష్మి ఆర్ వి సత్యనారాయణ మరియు విద్యార్థిని విద్యార్థులు రెండు నిమిషాలు మౌనం పాటించి అంజలి ఘటించారు.


REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA

REDMI NOTE 5 PRO
MI DUAL CAMERA


GANDHIAN STUDIES CENTRE
(SPONSORED BY UGC, NEW DELHI)
SRI Y.N. COLLEGE
SRI Y.N. COLLEGE
U.G. COURSES
AI DUAL CAMERA
Shot by SAIRAM NAIK

# బాపూజీకి ఘననివాళి




నరసాపురం - ప్రభాతవార్త :

స్థానిక వైఎన్ కళాశాలలో మహాత్మాగాంధీ 73వ వర్ధంతిని గాంధీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎ.పి.వి అప్పారావు, డాక్టర్ సిఎస్‌రావ్, పి.జి డైరెక్టర్ నిమ్మల చింతారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ.పి.వి అప్పారావు మాట్లాడుతూ మహాత్మున్ని మార్గదర్శకం చేసుకుని ముందుకు నడవడం అంటే మంచిబాటవైపు, సత్య వాక్యం వైపు, శాంతికి సుగమంగా వెళ్ళడమన్నారు. ప్రపంచం యావత్తు కూడా నేడు గాంధీబాటను పయనిస్తున్నాయన్నారు. అకడమిక్ రీసర్చ్ అడ్వయిజర్ ఆర్.వి. సుబ్బారావు, ఆర్. పార్థసారధి, డాక్టర్ పులపర్తి వెంకట సుబ్బారావు, చినిమిల్లి శ్రీనివాస్, గంధం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.